ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
Bullet Edition
బుధవారం 10 డిసెంబరు 2025
www.prajaswaramdaily.com
1 pm

# 'ఆదర్శ కుటుంబం'

## వెంకటేశ్ - త్రివిక్రమ్ కొత్త సినిమా ప్రకటన


టాలీవుడ్ , ప్రజాస్వరం : త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకటేశ్ కథానాయకుడిగా ఆదర్శ కుటుంబం' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. 'హౌస్ నం47 (%ూఖ%47)' అనేది ఉ ప శీర్షిక. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టైటిల్‌ను ప్రకటించారు. మూవీ రెగ్యులర్ షూటింగ్ నేటినుంచి ప్రారంభమైనట్లు తెలుపుతూ వెంకటేశ్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను కూడా పంచుకున్నారు. వచ్చే ఏడాది వేసవిలో దీన్ని విడుదల చేయనున్నట్లు తెలిపారు. తాజాగా పంచుకున్న ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో వెంకటేశ్ సింపుల్‌లుక్‌లో మధ్యతరగతి వ్యక్తిగా ఆకట్టుకుంటున్నారు. త్రివిక్రమ్ గత చిత్రాల్లాగే ఇందులోనూ ఇద్దరు నాయికలకు అవకాశమున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. ఆ పాత్రల కోసం త్రిష, నిధి అగర్వాల్‌తో పాటు రుక్మిణీ వసంత్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం బలంగా వినిపిస్తోంది. 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' సినిమాలకు త్రివిక్రమ్ స్క్రిప్ట్‌ని అందించారు.




# పౌరులకు రూ.2 వేల కోట్లు

## ప్రధానమంత్రి మోదీ సోషల్ మీడియా వేదికగా ప్రకటన

బ్యాంకుల్లో పేరుకుపోయిన సుమారు రూ.2వేల కోట్ల అన్‌క్లెయిమ్డ్ నగదును తిరిగి పౌరులకు అందిచామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడించారు. 2025 అక్టోబర్‌లో 'మీ డబ్బు మీ హక్కు' పేరిట కేంద్రం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా నిజమైన ఖాతాదారులకు తిరిగి చెల్లించామని వివరించారు. ప్రతీ పౌరుడు తమకు దక్కాల్సిన వాటిని పొందాలనే లక్ష్యంతో దీనిని చేపట్టినట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. "దేశంలోని వివిధ ఆర్థిక సంస్థల్లో గణనీయమైన మె-ంత్తంలో ప్రజాధనం క్లెయిమ్ కాకుండా మిగిలి ఉ ందన్నారు. . భారతీయ బ్యాంకుల్లో సుమారు రూ. 78,000 కోట్ల క్లెయిమ్ చేయని డబ్బు మిగిలి ఉ ందన్నారు. ఇంకా బీమా కంపెనీల వద్ద దాదాపు రూ. 14,000 కోట్లు క్లెయిమ్ చేయని డబ్బు మిగిలిపోయిందన్నారు. దీంతో పాటు మ్యూచ్‌వల్ ఫండ్లలో సుమారు రూ.3,000 కోట్లు, అదే విధంగా డివిడెండ్ల రూపంలో రూ.9,000 కోట్లు క్లెయిమ్ కాకుండా మిగిలిపోయాయన్నారు. మరచిపోయిన ఆర్థిక ఆస్తిని కొత్త అవకాశంగా మార్చుకోవడానికి ఇది ఒక అవకాశం. 'మీ డబ్బు- మీ హక్కు' ఉ ద్యమంలో పాల్గొనండి." అని పిలుపునిచ్చారు. అన్‌క్లెయిమ్డ్ డబ్బును తిరిగి పొందే ప్రక్రియను సరళంగా, పారదర్శకంగా చేయడానికి ప్రభుత్వం




ప్రత్యేక పోర్టల్‌లను ప్రారంభించిందని తెలిపారు. ఇది పౌరులు తమ నిధులను ట్రాక్ చేయడంలో, క్లెయిమ్ చేసేందుకు సహాయపడుందని వివరించారు.

### 477 జిల్లాల్లో క్యాంపులు

అన్‌క్లెయిమ్డ్ నగదును అందరికీ దక్కే విధంగా మారుమూల ప్రాంతాలపై దృష్టి సారించి, దేశంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో 477 జిల్లాల్లో ఫెసిలిటేషన్ క్యాంపులను నిర్వహించామని ప్రధాని మోదీ తెలిపారు. ఫలితంగా ప్రభుత్వంతో పాటు ఇతర నియంత్రణ సంస్థలు, బ్యాంకులు, ఆర్థిక సంస్థల సాయంతో దాదాపు రూ. 2,000 కోట్లు ఇప్పటికే పౌరులకు అందిచామని వివరించారు.

# స్టార్టప్‌లకు కేంద్రంగా హైదరాబాద్

## సీఎం రేవంత్‌రెడ్డి

### గూగుల్ ఫర్ స్టార్టప్స్ కేంద్రం ప్రారంభం

తమ ప్రభుత్వం 1000 కోట్లతో స్టార్టప్ ఫండ్ ఏర్పాటు చేస్తుంది. - సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, ప్రజాస్వరం హైదరాబాద్‌ను స్టార్టప్‌లకు కేంద్రంగా చేయనున్నట్లు రేవంత్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ స్టార్టప్‌లపైనే కాకుండా యూనికార్న్ సంస్థలపై దృష్టి సారించిందన్నారు. హైదరాబాద్ నుంచి కనీసం 100 యూనికార్న్ సంస్థలు రావాలని అన్నారు. టీ హబ్‌లో గూగుల్ ఫర్ స్టార్టప్స్ కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. 1998లో గూగుల్ ప్రస్థానం కూడా ఒక స్టార్టప్ మాదిరిగా మొదలైందన్నారు . గూగుల్ విజయ ప్రస్థానం మాకు నిత్యం స్ఫూర్తిదాయకమన్నారు. గూగుల్, యాపిల్, అమెజాన్, టెస్లా, వంటి గొప్ప స్టార్టప్‌లు వచ్చాయన్నారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. తాము అధికారంలోకి వచ్చి రెండేళ్ల అయిన సందర్భంగా ఈ కేంద్రం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇదో కొత్త ప్రారంభమని, అలాగే కొత్త



ప్రయాణమన్నారు. స్టార్టప్స్ రంగంలో ఎన్నో అవకాశాలు ఉ న్నాయన్నారు. అలాగే మా స్టార్టప్ లకు గూగుల్ మెంటార్‌గా ఉ ండడం చాలా సంతోషమన్నారు. 3 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యమంటూ ఉంటేనే ప్రగతి పథంలో దూసుకెళ్లగమన్నారు.

# దీపావళికి యునెస్కో గుర్తింపు

## కల్చరల్ హెరిటేజ్ జాబితాలో చోటు

ఢిల్లీ, ప్రజాస్వరం

ప్రపంచ వేదికపై భారతీయ పండగ దీపావళికి అరుదైన గౌరవం దక్కింది. దీపావళికి యునెస్కో గుర్తింపు లభించింది. యునెస్కో కల్చరల్ హెరిటేజ్ జాబితాలో ఈ వేడుకను చేర్చారు. మరోవైపు దీపావళికి యూనెస్కో గుర్తింపు రావడం పట్ల సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర షేకావత్ ఆనందం వ్యక్తం చేశారు. భారతీయులకు దీపావళి ఎంతో ప్రత్యేకమైనదని, అనేక తరాలుగా దీనిని జరుపుకొంటున్నట్లు తెలిపారు. కుండలు చేసే వారి నుంచి కళాకారులు వరకు అనేక మంది ఈ వారసత్వాన్ని కొనసాగిస్తున్నట్లు చెప్పారు. యూనెస్కో గుర్తింపు రావడం ఒక బాధ్యత అని, మనమందరం కచ్చితంగా ముందు తరాలకు అందించాలని పేర్కొన్నారు. దీపావళి అంటే రామరాజ్యానికి, సుపరిపాలనకు సంబంధించినదని పిల్లలకు తెలియాల్సి ఉందన్నారు.





# కేటీఆర్ వాహనం తనిఖీ


సిరిసిల్ల, ప్రజాస్వరం

పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. సిరిసిల్ల నియోజకవర్గ పర్యటనకు వెళ్తున్న సందర్భంగా జిల్లెల గ్రామం వద్ద కేటీఆర్ వాహనాన్ని ఆపారు. కేటీఆర్ తనిఖీలకు సహకరించారు.

# పంచాయితీ రగడ

సూర్యాపేట, ప్రజాస్వరం

తుంగతుర్తి సెగ్మెంట్, లింగంపల్లిలో పంచాయతీ ఎన్నికల రగడ హత్యకు దారితీసింది. గత రాత్రి సుమారు 70 మంది కాంగ్రెస్ కార్యకర్తలు కర్రలు రాళ్లతో బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడి చేసినట్లు సమాచారం. దాడిలో బీఆర్ఎస్ కార్యకర్త ఉప్పుల మల్లయ్య మృతి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్తో సహా 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించారు. గ్రామంలో భారీగా పోలీసు లను మోహరించారు.




# ఉస్మానియా వర్సిటీకి రూ. 1000 కోట్లు

ఓయూ వర్సిటీ, ప్రజాస్వరం

ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధి కోసం రూ.1000 కోట్లు కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ మే-రకు వర్సిటీని సీఎం రేవంత్ సందర్శించారు. ఈరోజు మధ్యాహ్నం 3 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి బయలుదేరతారు.

# 35 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

## పది లక్షల ఉద్యోగాలు: అమెజాన్




ఢిల్లీ, ప్రజాస్వరం

2030 నాటికి భారత్‌లో వివిధ వ్యాపారాల్లో 35 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు పెడతామని ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ వెల్లడించింది. ఢిల్లీలో జరిగిన అమెజాన్ సంభవ్ సమిట్‌లో ఈ ప్రకటన చేసింది. 15 ఏళ్లలో భారత్‌లో అమెజాన్ 40 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు పెట్టిందని తెలిపింది. 2024లో సుమారు 2.8 మిలియన్ల మందికి ప్రత్యక్ష, పరోక్ష, సీజనల్ ఉద్యోగాలు లభించాయని పేర్కొంది. 2030 నాటికి అదనంగా 10 లక్షల ఉద్యోగాల సృష్టి లక్ష్యంగా పెట్టుకుందని వెల్లడించింది.. భారత ప్రభుత్వ ఆత్మనిర్భర్, వికసిత్ లక్ష్యాలకు అనుగుణంగా ఉందని, భారత్‌లో చిన్న వ్యాపారాలకు డిజిటల్ మౌలిక సదు-పాయాలను అందించడంలో, లక్షలాది ఉద్యోగాలను సృష్టించడంలో, మేడ్ ఇన్ ఇండియాను ప్రపంచవ్యాప్తంగా తీసుకెళ్లే దిశగా మేం భారీగా పెట్టుబడులు పెట్టాం" అని అమెజాన్‌లో ఎమర్జింగ్ మార్కెట్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అమిత్ అగర్వాల్ అన్నారు.



డీజీపీ మనసు దోచిన తొమ్మిదో తరగతి విద్యార్థి

# నిమిషాల వ్యవధిలో చిత్రపటం స్కెచ్

గ్లోబల్ సమ్మిట్ 2025 సెక్యూరిటీ ఇన్‌స్పెక్షన్ ప్రాంత సందర్శన సమయంలో నిమిషాల వ్యవధి లోనే డీజీపీ శివధర్ రెడ్డి చిత్ర పటాన్ని స్కెచ్ వేశాడు ఏ .భగవేందర్ అనే తొమ్మిదో తరగతి విద్యార్థి.. చిత్ర లేఖనంలో అతని ప్రతిభను అభినందించిన డీజీపీ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

హైదరాబాద్, ప్రజాస్వరం